ఇద్దరు రాష్ట్ర ఉపాధ్యాయులకు జాతీయ అవార్డు

మన తెలంగాణ / హైదరాబాద్ : జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉపాధ్యాయుల జాబితా–2024 ను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఉత్తమ ఉపాధ్యాయులుగా మొత్తం 50 మందిని ఎంపిక చేయగా అందులో తెలుగు రాష్ట్రాల నుంచి ఇద్దరు చొప్పున మొత్తం నలుగురు ఉత్తమ ఉపాధ్యాయులను ఎంపిక చేసింది. తెలంగాణ నుంచి తాడూరి సంపత్ కుమార్, పెసర ప్రభాకర్ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ నుంచి కునాటి సురేష్, మిడ్డీ శ్రీనివాస రావు లు ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికాయ్యారు.విద్యారంగానికి సంబంధించి కేంద్ర ప్రభుత్వం, ఏటా జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని గుర్తించి జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుతో సత్కరిస్తుంది. అందులో భాగంగా సెప్టెంబర్ 5 వ తేదీ సాయంత్రం ఢిల్లీలోని విజ్ఞాన భవన్ లో భారత రాష్ట్రపతి చేతుల మీదుగా ఈ అవార్డులను ప్రధానం చేయనున్నారు. అయితే కేంద్రం ఎంపిక చేసిన జాబితా–2024 లో మొత్తం 50 మంది ఎంపికవగా అందులో 34 మంది పురుషులు, 16 మంది మహిళా ఉపాధ్యాయులు ఉన్నారు. వీరిలో ఇద్దరు వికలాంగ ఉపాధ్యాయులు కాగా, మరొకరు సిడబ్లుఎస్ఎన్ (చిల్డ్రెన్ విథ్ స్పెషల్ నీడ్స్) ఉన్నారు.

రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా 41 మంది ఎంపిక

రాష్ట్ర స్థాయిలో 41 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా తెలంగాణ ప్రభుత్వం ఎంపిక చేసింది. ఈ మేరకు విద్యాశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. జిహెచ్ఎం, ప్రిన్సిపల్ క్యాటగిరి నుంచి 10 మందిని, ఎస్ఎ, ఎల్ఎఫ్ఎల్, పిజిటి క్యాటగిరి నుండి 20 మందిని, ఎస్జిటి, పిఇటి, ఎల్పి, టిజిటి క్యాటగిరి నుండి 11 మందిని మొత్తం 41 మందిని ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేశారు. ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిలో టి. భాస్కర్ (హెచ్ఎం. జెడ్పి హెచ్ఎస్ తెల్లాపూర్), ఎం.నరేందర్ (హెచ్ఎం జెడ్పి హెచ్ఎస్ ఆలూర్), ఎవి సత్యవతి (రిటైర్డ్ హెచ్ఎం హైదరాబాద్), ఎస్కె తాజ్ బాబు (హెచ్ఎం జెడ్పిహెచ్ ఎస్ రాయిదుర్గ్), టి.సునీత (హెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ కోటకొండ), జి.బాపు రెడ్డి (హెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ కుషాయిగూడ), పి. శంకర్ గౌడ్ (హెచ్ఎం జెడ్పిహెచ్ ఎస్ యాప్రాల్), పి.పద్మ (హెచ్ఎం జెడ్పిజిహెచ్ఎస్ కాసనగోడు), కె. నర్సయ్య (హెచ్ఎం జెడ్పిహెచ్ఎస్ అంకోలి), కె. ఇందుమతి (ప్రిన్సిపల్ టిజిఆర్ జూనియర్ కాలేజీ బాలికలు), స్కూల్ అసిస్టెంట్ క్యాటగిరిలో కె.నర్సిములు (ఇబ్రాహింనగర్), కె. అనురాధ(కొథుర్), కె. రమేష్ (చిచోలి బి), సిహెచ్ మధు కృష్ణ(దుబ్బ), జె.రాజశేఖర రావు (చిన్నముద్దునూరు), ఎస్.సురేందర్ (అన్నారం), సిహెచ్ శర్మిల (అలుబాక), ఎం.రమేష్ (బ్రహ్మణపల్లి), జి.రాజయ్య (మొగుల్లపల్లి), జి.అంజన్ కుమార్ (జ్యోతినగర్), కె.కృష్ణ కాంత్ నాయక్ (మిర్యాలగూడ), సిహెచ్ గిరిప్రసాద్ (తిమ్మాపురం), ఎన్.అమరేందర్ రెడ్డి (కొంపల్లి), పి.శంకర్ గౌడ్ (శివనగర్), జి.వెంకటేశ్వర్లు (పెద్దగోపతి), కె.సత్యం (కందనెల్లి), టి.స్వర్ణలత (పాల్వంచ), వి.రామకృష్ణ (చిన్నమల్లారెడ్డి), పి.రూపారాణి (సిరిసిన గండ్ల), ఆర్.కృష్ణప్రసాద్ (నాగపూర్), ఎస్జిటి, పిఇటీస్, ఎల్పిస్ క్యాటగిరీలో జె.శ్రీనివాస్ (అక్కపల్లి గూడ), వై.వెంకట సురేష్ కుమార్ (రామంచ), పి.రఘురామారావు (జీడిపల్లి), దాసరి శంకర్ (పీచర), పి. శ్రీనివాస్ (దేగావ్), కె.సుధాకర్ (ఢిడుగు),డి.కవిత (పెద్ద రాజమూర్), ఎం.క్రాంతి కుమారి(సింగన్న గూడ), కె. నాగేశ్వరి (పటేల్ గూడ), డి. ఉమాదేవి (ఆర్ఎన్ గుట్ట), జి.శ్రీనివాస్ (కీసరగుట్ట) తదితరులు ఉన్నారు. వీరికి రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా గురువారం జరిగే అధికారిక కార్యక్రమంలో అవార్డులను ప్రదానం చేయనుంది.

72 మంది ఎస్టి గురుకుల అధ్యాపకులకు అవార్డులు

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవలు అందించిన 72 మంది ఎస్టి గురుకుల ఉపాధ్యాయులను ఎస్టి గురుకుల విద్యాలయాల సంస్థ సత్కరించనుంది. 54 మంది టీచింగ్ సిబ్బంది, పిఇటి, ఆర్ట్, క్రాఫ్ట్ మ్యూజిక్ టీచర్లు, లైబ్రేరియన్లు, 18 మంది ప్రిన్సిపల్స్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులతో సత్కరించనున్నారు.

సమాజంలో టీచర్ల పాత్ర ఎంతో ఉన్నతం

సిఎం 'టీచర్స్ డే' శుభాకాంక్షలు

ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా దరికీ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. విద్యావేత్త, మాజీ రాష్ట్రపతి 'భారతరత్న' సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణమన్నారు. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ, సమాజాన్ని ఉన్నతంగా తీర్చిదిద్దే ఉపాధ్యాయులది బాధ్యత చాలా గొప్పదని సిఎం అన్నారు. దశాబ్దాలుగా తెలంగాణ ఉద్యమాన్ని సజీవంగా నిలబెట్టడంలో, రాష్ట్ర సాధన ఉద్యమంలో అధ్యాపకులది కీలక పాత్ర అని, అలాంటి గురువులను ప్రజాప్రభుత్వం సమున్నతంగా గౌరవిస్తోందని ముఖ్యమంత్రి ఓ సందేశంలో పేర్కొన్నారు. సమాజంలో సమున్నత పాత్ర పోషిస్తున్న ఉపాధ్యాయుల కోసం 15 ఏళ్లుగా పెండింగ్‌లో పదోన్నతి సమస్యను పరిష్కరించడం, బదిలీలు చేపట్టడం, నియామకాల కోసం డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేయడం వంటి ప్రభుత్వం అనేక నిర్ణయాలు తీసుకున్నట్టు ఆయన పేర్కొన్నారు. డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ స్ఫూర్తితో ఉపాధ్యాయ సమాజం విద్యార్థుల భవిష్యత్ కోసం మరింత అంకితభావంతో పనిచేయాలని ముఖ్యమంత్రి కోరారు.

ఉద్యాన వర్శిటి ప్రొఫెసర్‌కు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు

గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 5న అత్యంత ప్రతిష్టాత్మకంగా ఇచ్చే రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ములుగు లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం డీన్ డాక్టర్ మర్రి రాజశేఖర్ ఎంపికయ్యారు.బోధన, పరిశోధనలో సుమారు 26 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం కలిగిన డాక్టర్ మర్రి రాజశేఖర్ ఉద్యాన విద్యార్థులకు పీజీ, పీహెచ్డీ కోర్సులలో తోట పంటల్లో ఆధునిక పజ్ఞానంపై బోధిస్తున్నారు.

ఢిల్లీలో రూ.35కే కిలో ఉల్లి

న్యూఢిల్లీ : ఉల్లి ధరల ఘాటు నుంచి ఉపశమనం కల్పించడానికి గురువారం నుంచి కిలో ఉల్లిని రూ.35 కే విక్రయించడానికి కేంద్రం రంగం సిద్ధం చేసింది. మొబైల్ వ్యాన్లు, జాతీయ సహకార వినియోగదారుల సమాఖ్య (ఎన్‌సిసిఎఫ్) రిటైల్ దుకాణాల ద్వారా ఢిల్లీ–ఎన్‌సీఆర్ లో ప్రజలకు విక్రయించనుంది. ఢిల్లీలోని కృషి భవన్, ఎన్‌సీయూఐ కాంప్లెక్స్, రాజీవ్‌చౌక్ మెట్రో స్టేషన్, పటేల్ చౌక్ మెట్రో స్టేషన్, నోయిడాలతోపాటు మొత్తం38 ప్రాంతాల్లో విక్రయాలు చేపట్టనున్నారు. కేంద్ర ఆహార వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి కృషి భవన్ నుంచి ఉల్లిపాయల రిటైల్ విక్రయాలు ప్రారంభించనున్నారు.

గోదావరి ఉగ్రరూపం!

● భద్రాచలం వద్ద పెరుగుతున్న నీటిమట్టం ● వరద మరింత తీవ్రం ..సిడబ్ల్యుసి హెచ్చరిక ● శాంతించిన కృష్ణమ్మ..సాగర్ గేట్లు మూసివేత

మనతెలంగాణ/హైదరాబాద్: ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి నది ఉగ్రరూపం దాలుస్తోంది. బుధవారం ఉదయం నుంచి నదిలో వరద ప్రవాహం అంతకంతకూ పెరుగుతూ వస్తోంది. భద్రాచలం వద్ద ఇప్పటికే మొదటి ప్రమాదహెచ్చరికను జారీ చేశారు. నదిలో నీటిమట్టం 44అడుగులు దాటేసింది. ఎగువన పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకుని గోదావరికి వరద ప్రవాహం మరింత పెరిగే అవకాశం ఉందని కేంద్ర జలసంఘం హెచ్చరికలు జారీ చేసింది. పరివాహక రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఎగువ నుంచి శ్రీరాం సాగర్‌ప్రాజెక్టులోకి 3.05లక్షల క్యూసెక్కువ వరద నీరు చేరుతోంది. ప్రాజెక్టు గేట్లు తెరిచి 3.58లక్షల క్యూసెక్కుల నీటిని బయటకు విడుదల చేస్తున్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి 3.39లక్షల క్యూసెక్కుల వరదనీరు చేరుతుండగా, ప్రాజెక్టునుంచి 2.40లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టులో నీటినిలువ 13.67టిఎంసీలకు చేరుకుంది. కడెం ప్రాజెక్టులోకి 8815క్యూసెక్కుల నీరు చేరుతుండగా, ప్రాజెక్టు నుంచి కాలువలకు 676 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.మేడిగడ్డ వద్ద గోదావరిలో 8.03లక్షల క్యూసెక్కుల వరదనీరు ప్రవహిస్తోంది. అన్ని గేట్లు తెరిచి దిగువకు నీటిని వదిలేస్తున్నారు. సమక్క సాగర్ వద్ద 7.11లక్షల క్యూసెక్కుల వరదనీరు ప్రవహిస్తోంది. దుమ్ముగూడెం వద్ద వరద ప్రవాహం 9.54లక్షల క్యూసెక్కులకు పెరిగింది. భద్రాచలం వద్ద గోదావరిలో 8.79లక్షల క్యూసెక్కుల వరదనీరు ప్రవహిస్తోంది. మంజీరా నదిలో కూడా వరద ప్రవాహం పెరిగింది. ఎగువ నుంచి సింగూరు ప్రాజెక్టులోకి 44289క్యూసెక్కుల వరదనీరుచేరుతోంది. ప్రాజెక్టులో నీటినిలువ 25.89టిఎంసీలకు చేరింది. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 28000క్యూసెక్కుల నీరు చేరుతోంది. నీటినిలువ 15.81టిఎంసీలకు పెరిగింది. ఎగువ నుంచి శ్రీశైలం ప్రాజెక్టుకు 1.54లక్షల క్యూ సెక్కుల వరదనీరు చేరుతుండగా,ప్రాజెక్టు నుంచి 90244క్యూసెక్కుల నీటిని బయటకు వదులు తున్నారు. దిగువన నాగార్జున సాగర్‌లోకి 39694క్యూసెక్కుల నీరు చేరుతోంది. దీంతో ప్రాజెక్టు గేట్లు మూసివేశారు.సాగర్ నుంచి 9694క్యూసెక్కుల నీటిని బయటకు విడుదల చేస్తున్నారు.

ఎల్ఎండి గేట్లు ఎత్తివేతకు సిద్ధం

ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలతో మానేరు నది ఉధృతంగా ప్రవహిస్తోంది. లోయర్ మానేరు ప్రాజెక్టులోకి వరద నీరు భారీగా చేరటంతో డ్యాంలో నీటిమట్టం గరిష్ట స్తాయికి చేరుకుంది. ఏ క్షణంలోనైనా ప్రాజెక్టు గేట్లు ఎత్తివేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నారు.లోయర్ మానేరు ఇఇ నాగభూషణం రావు బుధవారం నాడు పోలీస్,రెవెన్యూ అధికారులకు ప్రజప్రతినిధులకు డ్యాం గేట్ల ఎత్తివేతకు సంబంధించిన సమాచారం అందజేశారు. ఉత్తర తెలంగాణాలో అతిభారీ వర్ష సూచన కారణంగా ఏక్షణంలోనైనా ప్రాజెక్ట్ వరద గేట్లు ఎత్తి, నీటిని దిగువకు వదిలే అవకాశం ఉందని ప్రకటించారు.

గురుకులాల్లో సిబ్బంది తొలగింపు దారుణం

సిఎంకు హరీశ్‌రావు లేఖ

మన తెలంగాణ/హైదరాబాద్ : సాంఘీక సంక్షేమ గురుకుల విద్యాలయాల్లో తొలగించిన సిబ్బందిని పునర్ నియామకం చేయడం, పెండింగ్ జీతాలను చెల్లించడంపై సిఎం రేవంత్‌కు మాజీ మంత్రి హరీశ్ రావు బుధవారం బహిరంగ లేఖ రాశారు. సెప్టెంబర్ 5న జరిగే ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం టీచర్లకు అదనపు ప్రోత్సాహకాలు అందిచడం ఆనవాయితి. అలాంటి సంప్రదాయాన్ని పాటించకపోగా విద్యా బుద్ధులు నేర్పే గురువులను అర్ధాంతరంగా తొలగించి వారికి, వారి కుటుంబాలకు అంతులేని క్షోభను కలిగించారని ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ వెల్ఫేర్ విద్యాలయాల్లో పనిచేస్తున్న 6,200 మంది పార్ట్ టైమ్ టీచర్లు, పార్ట్ టైం లెక్చరర్లు, డీ.ఈ.వో.లను ఏక కాలంలో తొలగించారన్నారు. ఇది అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. దీనిని బిఆర్ఎస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గడిచిన మూడు నెలలుగా వీరికి జీతాలు చెల్లించడం లేదన్నారు. జీతాలు అడిగిన పాపానికి ఏకంగా వారిని ఉద్యోగాల నుంచే తొలగించడం ఎంత వరకు సమంజసమని, ఇదేనా మీరు చెపుతున్న ప్రజా పాలన అని ప్రశ్నించారు. విద్యా సంవత్సరం మధ్యలో టీచర్లను తొలగించడం ద్వారా విద్యార్థులకు కూడా తీరని నష్టం జరుగుతున్నదన్నారు. సిలబస్ పూర్తికాక విద్యార్థులు నష్టపోతున్నారన్నారు. తొలగింపుకు గురైన టీచర్లు, వారి కుటుంబాలు అనుభవిస్తున్న బాధ చెప్పనలవి కానివన్నారు. బిఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రెసిడెన్షియల్ పాఠశాలలో ఎస్సి, ఎస్టి, మైనార్టీ విద్యార్థులకు ఐఐటి, ఎన్ఐటి కోచింగ్ కూడా అందించే వాళ్ళమన్నారు. ఫలితంగా వేల మంది విద్యార్థులకు ఉన్నత విద్యాలయాల్లో ప్రవేశాలు లభించాయని వెల్లడించారు.

ఎన్డీఆర్ఎఫ్ నిధులు వినియోగించండి

మన తెలంగాణ/హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వద్ద ప్రస్తుతం ఉన్న రూ.1,345 కోట్ల ఎన్డీఆర్ఎఫ్ నిధులను వినియోగించాలని కేంద్రం సూచించింది. తెలంగాణలో ఎన్డీఆర్ఎఫ్ నిధుల వినియోగం, మంజూరు విషయంలో కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ చేసిన విజ్ఞప్తిపై అమిత్‌షా సానుకూలంగా స్పందించారు. అమిత్‌షా ఆదేశాలతో కేంద్ర హోంశాఖ డైరెక్టర్ ఆశిష్ గవాయ్ ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. అకౌంటెంట్ జనరల్ నివేదిక ప్రకారం రాష్ట్రం వద్ద ప్రస్తుతం రూ. 1,345 కోట్ల ఎనీఆర్ఎఫ్ నిధులు ఉన్నాయని ఉత్తర్వుల్లో కేంద్రం పేర్కొంది.

సవరణ

మెసర్స్ నవ ఇంజినీర్స్ అండ్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్‌లో ఉన్నది) వారి ఇ-వేలం నకు సంబంధించి

3 సెప్టెంబర్ 2024న ఈ వార్తాపత్రికలో ప్రచురించిన దానికి సంబంధించి, లిక్విడేటర్ వారు తెలియజేయునది ఏమనగా బయాన మొత్తము వరుసుగా లాటు నెం.1 నకు రూ॥ 0.755 లక్షలు మరియు లాటు నెం. 2నకు రూ॥ 0.174 లక్షలుగా మార్పుటమైనది

మధుసూధన్ రావు గోనుగుంట, లిక్విడేటర్
సెల్ నెం 9177715558, 8074633502

యూకో బ్యాంక్
(భారత ప్రభుత్వ రంగ సంస్థ)
అబిడ్స్ సర్కిల్ బ్రాంచ్-5-8-600 నుండి 604, మొదటి అంతస్తు, ముబారక్ బజార్, అబిడ్ సర్కిల్, హైదరాబాద్- 500001. ఫోన్ : 040-23201404, 23205756 & 23200294

రుణగ్రహీతకు డిమాండ్ నోటీసు

(సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002), అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు)

(క్ర.సం.1) రుణగ్రహీత పేరు: మెస్సర్స్ మోహన్ మల్టిస్పెషాలిటీ హాస్పిటల్ ప్రొప్రైటర్ : శ్రీ జెర్పుల రాంజీ, ఇం.నెం.7-3-49/ఎంఎన్/27/1 నుండి 5 మల్లికార్జున నగర్, సాగర్ రింగ్ రోడ్, బైరామల్‌గూడ, సరూర్‌నగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్- 500079 హామీదారు పేరు : 1 శ్రీ జెర్పుల రాంజీ, ఇం.నెం.3-22/4, స్ట్రీట్ నెం.1, వెంకటేశ్వర కాలనీ, సరూర్‌నగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్- 500035 మరియు శ్రీ జెర్పుల రాంజీ తండ్రి శ్రీ ఫ్లాట్ నెం.301, శ్రీ సాయి కాంప్లెక్స్, రోడ్ నెం.5, వైదేహినగర్, వనస్థలిపురం, హైదరాబాద్- 500070. 2) శ్రీమతి రమావత్ భాగ్య లక్ష్మి, ఇం.నెం.3-22/4, స్ట్రీట్ నెం.1, వెంకటేశ్వర కాలనీ, సరూర్‌నగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్- 500035 మరియు శ్రీమతి రమావత్ భాగ్య లక్ష్మి, ఫ్లాట్ నెం.301, శ్రీ సాయి కాంప్లెక్స్, రోడ్ నెం.5, వైదేహినగర్, వనస్థలిపురం, హైదరాబాద్- 500070. డిమాండ్ నోటీసు తేది : 28.08.2024, రావల్సిన బకాయి మొత్తం తేది : 28.05.2024 నాటికి రూ.56,14,889.81 (రూపాయలు యాభై ఆరు లక్షల పద్నాలుగు వేల ఎనిమిది వందల ఎనభై తొమ్మిది మరియు పైసలు ఎనభై ఒక్కటి మాత్రమే) (30.04.2024 నుండి వడ్డీతో కలుపుకొని) అనుషంగిక వ్యయాలు, ఖర్చులు మరియు భవిష్యవడ్డీతో.

(క్ర.సం.2) రుణగ్రహీత పేరు: శ్రీ జెర్పుల రాంజీ, ఇం.నెం.3-22/4, స్ట్రీట్ నెం.1, వెంకటేశ్వర కాలనీ, సరూర్‌నగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్- 500035 మరియు శ్రీ జెర్పుల రాంజీ, ఫ్లాట్ నెం.301, శ్రీ సాయి కాంప్లెక్స్, రోడ్ నెం.5, వైదేహినగర్, వనస్థలిపురం, హైదరాబాద్- 500070. 2) శ్రీమతి రమావత్ భాగ్య లక్ష్మి, ఇం.నెం.3-22/4, స్ట్రీట్ నెం.1, వెంకటేశ్వర కాలనీ, సరూర్‌నగర్, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్- 500035 మరియు శ్రీమతి రమావత్ భాగ్య లక్ష్మి, ఫ్లాట్ నెం.301, శ్రీ సాయి కాంప్లెక్స్, రోడ్ నెం.5, వైదేహినగర్, వనస్థలిపురం, హైదరాబాద్- 500070. డిమాండ్ నోటీసు తేది : 28.08.2024, రావల్సిన బకాయి మొత్తం తేది : 28.05.2024 నాటికి రూ.95,25,463.98 (రూపాయలు తొంబై ఐదు లక్షల ఇరవై ఐదు వేల నాలుగు వందల అరవై మూడు మరియు పైసలు తొంబై ఎనిమిది మాత్రమే) (30.04.2024 నుండి వడ్డీతో కలుపుకొని) అనుషంగిక వ్యయాలు, ఖర్చులు మరియు భవిష్యవడ్డీతో.

ఉమ్మడి ఆస్తి షెడ్యూల్

రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా ఎల్.బి.నగర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, బైరామల్‌గూడ గ్రామంలోని మల్లికార్జున నగర్‌కు ప్రస్తుత బ్లాక్ నెం.2, వార్డు నెం.7, సర్వే నెం.27/1/భాగంలో మొత్తం 488 చ.గ.లు లేదా 408.01 చ.మీ.ల విస్తీర్ణం గల ఓపెన్ ప్లాట్‌పై 13500 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగిన (గ్రౌండ్ + పై అంతస్తులతో కలిగిన్న) (అసెస్‌మెంట్ నెం.1030701859) ఇంటి నెం.7-3-49/ఎంఎన్/27/1 నుండి 5 వరకు గల ఆవరణలో గల గృహము యావదాస్తి. 308 చ.గ.ల విస్తీర్ణం గల ఫ్లాట్ యొక్క సరిహద్దులు : తూర్పు : 15' వెడల్పు రోడ్డు, దక్షిణం : సెట్ బ్యాక్‌తో కలిపి 20' వెడల్పు రోడ్, పడమర : అదే ఫ్లాట్‌లోని పడమటి భాగం, ఉత్తరం : పొరుగువారి గృహము మరియు 12' వెడల్పు రోడ్డు, 180 చ.గ.ల విస్తీర్ణము కల ఫ్లాట్ యొక్క సరిహద్దులు : తూర్పు : ఓపెన్ ల్యాండ్‌లోని తూర్పు భాగం, దక్షిణం : 5' సెట్ బ్యాక్‌తో కలుపుకొని 20' వెడల్పు రోడ్, పడమర : సర్వే నెం.27/1లోని పొరుగువారి ఫ్లాట్, ఉత్తరం : పొరుగువారి గృహము మరియు 12' వెడల్పు రోడ్.

రిజిస్ట్రేషన్ జిల్లా ఎల్.బి.నగర్, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి క్రింద రంగారెడ్డి జిల్లా, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, బైరామల్‌గూడ గ్రామంలోని మల్లికార్జున నగర్‌కు ప్రస్తుత బ్లాక్ నెం.2, వార్డు నెం.7, సర్వే నెం.27/1/భాగంలో మొత్తం 488 చ.గ.లు లేదా 408.01 చ.మీ.ల విస్తీర్ణం గల ఓపెన్ ప్లాట్‌పై 13500 చ.అ.ల ప్లింత్ ఏరియాతో ఆర్‌సిసి కలిగిన (గ్రౌండ్ + పై అంతస్తులతో కలిగిన్న) (అసెస్‌మెంట్ నెం.1030701859) ఇంటి నెం.7-3-49/ఎంఎన్/27/1 నుండి 5వ వరకు గల ఆవరణలో గల గృహము యావదాస్తి. 308 చ.గ.ల విస్తీర్ణం గల ఫ్లాట్ యొక్క సరిహద్దులు : తూర్పు : 15' వెడల్పు రోడ్డు, దక్షిణం : 5 సెట్ బ్యాక్‌తో కలిపి 20' వెడల్పు రోడ్, పడమర : అదే ఫ్లాట్‌లోని పడమటి భాగం, ఉత్తరం : పొరుగువారి గృహము మరియు 12' వెడల్పు రోడ్డు, 180 చ.గ.ల విస్తీర్ణము కల ఫ్లాట్ యొక్క సరిహద్దులు : తూర్పు : ఓపెన్ ల్యాండ్‌లోని తూర్పు భాగం, దక్షిణం : 5' సెట్ బ్యాక్‌తో కలుపుకొని 20' వెడల్పు రోడ్, పడమర : సర్వే నెం.27/1లోని పొరుగువారి ఫ్లాట్, ఉత్తరం : పొరుగువారి గృహము మరియు 12' వెడల్పు రోడ్.

ఒక వేళ పైన తెలిపిన వ్యక్తి/లు పైన తెలిపిన బకాయి మొత్తము, భవిష్య వడ్డీ మరియు అనుషంగిక ఖర్చులు, చార్జీలతో SARFAESI చట్టంలోని 13(2) ప్రకారం ఈ నోటీసు తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించుటలో విఫలమైనట్లయితే SARFAESI చట్టములోని సెక్షన్ 13(4) క్రింద మరియు సదరు చట్టంలోని వర్తించు ఇతర నిబంధనల క్రింద అన్ని లేదా ఏదేని హక్కులను బ్యాంకు వారు వినియోగించుకొనెదరు. చట్టములోని ఏదేని ఇతర నిబంధనల క్రింద అవసరమని భావించినచో ఇతర చర్యలు లేదా లీగల్ ప్రొసీడింగ్స్ చేపడుతూ బ్యాంకు వారి హక్కులకు భంగము కలగకుండా ఈ నోటీసు జారీచేయడమైనది.

తేది : 04-09-2024
ప్రదేశం : హైదరాబాద్
బ్రాంచ్ మేనేజర్
యూకో బ్యాంక్

DANLAW TECHNOLOGIES INDIA LIMITED
CIN : L72200TG1992PLC015099
Unit Nos. 201, 202 & 203, Gowra Fountainhead, Huda Techno Enclave, Madhapur, Hyderabad - 500081
Email ID: info@danlawtech.com Ph +91-40-23542499, Fax +91-40-23541671

31వ వార్షిక సాధారణ సమావేశము మరియు ఇ-ఓటింగ్ సమాచారపు నోటీసు

ఈ నోటీసు ద్వారా తెలియజేయునది ఏమనగా, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ("MCA") వారి జనరల్ సర్క్యులర్ నెం.లు 14/2020 తేది: 08 ఏప్రిల్, 2020, సర్క్యులర్ నెం. 17/2020 తేది: 13 ఏప్రిల్, 2020, సర్క్యులర్ నెం. 20/2020 తేది: 05 మే, 2020, సర్క్యులర్ నెం. 02/2021 తేది: 13 జనవరి, 2021, సర్క్యులర్ నెం. 19/2021 తేది: 08 డిసెంబర్, 2021, సర్క్యులర్ నెం. 21/2021 తేది: 14 డిసెంబర్, 2021, సర్క్యులర్ నెం. 02/2022 తేది: 05 మే, 2022 మరియు సర్క్యులర్ నెం. 10/2022 తేది: 28 డిసెంబర్, 2022 మరియు సర్క్యులర్ నెం. 09/2023 తేది: 25 సెప్టెంబర్, 2023, ("MCA సర్క్యులర్స్") మరియు SEBI సర్క్యులర్స్ SEBI/HO/DDHS/P/CIR/2022/0063 తేది: 13 మే, 2022 మరియు SEBI/HO/DDHS/DDHS-RACPOD1/P/CIR/2023/001 తేది: 05 జనవరి, 2023 మరియు SEBI/HO/CFD/CFD-PoD-2/P/CIR/2023/167 తేది: 07 అక్టోబర్, 2023 ప్రకారం 30 సెప్టెంబర్, 2024 వరకు వీడియో కాన్ఫరెన్సింగ్ (VC) మరియు ఇతర ఆడియో విజ్యూవల్ సాధనాలు (OAVM) ద్వారా వార్షిక సాధారణ సమావేశ నిర్వహణకు అనుమతించిన విధముగా AGMలో సభ్యుల భౌతిక హాజరు లేకుండా నోటీసులో పేర్కొన్న వ్యాపార లావాదేవీల నిమిత్తం వీడియో కాన్ఫరెన్సింగ్ (VC) / ఇతర ఆడియో విజ్యూవల్ సాధనాలు (OAVM) ద్వారా 28 సెప్టెంబర్, 2024 శనివారం ఉ॥ 10.00 గం॥లకు కంపెనీ యొక్క 31వ వార్షిక సాధారణ సమావేశం (AGM) నిర్వహించబడును.

MCA మరియు SEBI సర్క్యులర్‌లను అనుసరించి కంపెనీ యొక్క AGM నోటీసు మరియు 2023-24 వార్షిక రిపోర్ట్‌ను 04 సెప్టెంబర్, 2024 బుధవారం నాడు రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ("RTA") / డిపాజిటరీ పార్టిసిపెంట్లు ("DP's) వద్ద నమోదైన వారి ఇ-మెయిల్ చిరునామాలతో గల సభ్యులందరికీ ఎలక్ట్రానిక్ విధానం ద్వారా పంపడమైనది. సదరు నోటీసు మరియు వార్షిక రిపోర్టు కంపెనీ యొక్క వెబ్‌సైట్ అనగా www.danlawtechnologies.com, స్టాక్ ఎక్స్ఛేంజ్ వెబ్‌సైట్ www.bseindia.com మరియు NSDL యొక్క వెబ్‌సైట్ అనగా www.evoting.nsdl.com వద్దకూడా లభించును.

కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 91ను అనుసరిస్తూ కంపెనీ యొక్క సభ్యుల రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ పుస్తకములను 24 సెప్టెంబర్, 2024 నుండి 28 సెప్టెంబర్ 2024 (రెండు రోజులు కలుపుకొని) AGM ప్రయోజనార్థం మూసివేయబడును.

కంపెనీలు (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20తో చదవబడుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 108ను పరిశీలిస్తూ సవరించిన ప్రకారం సమయానుసారంగా SEBI(LODR) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44 క్రింద కంపెనీవారు సభ్యులు ఓటు వేయుటకు ఇ-ఓటింగ్ సదుపాయమును ఏర్పాటు చేసినారు. ఇ-ఓటింగ్ కొరకు వివరణాత్మక నియమ ని